ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 13-12.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2001లో ఈరోజు పార్లమెంట్ పై దాడిలో అమరవీరులైన భద్రతా సిబ్బందికి ఈ రోజు దేశప్రజాలునివాళి అర్పిస్తున్నారు.
2. బొగ్గు వేలం అనుసంధానానికి సంబంధించి coal సేతు విధానాన్ని ఆర్థిక వ్యవహారాల కాబినెట్ కమిటీ నిన్న ఆమోదించింది.
3. ఎనిమిది రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పర్యవేక్షణకు ఎన్నికల కమీషన్ ప్రత్యేక పరిశీలకులను నియమించింది.
4. గోట్ ఇండియా టూర్ ప్రారంభించేందుకు అర్జెంటీనా football దిగ్గజం lionel messi ఈరోజు kolkata చేరుకున్నారు.

**FUR REV. PARLIAMENT ATTCK – TRIBUTE**:

2001లో ఈరోజు పార్లమెంట్ పై దాడిలో అమరవీరులైన భద్రత సిబ్బందికి దేశ ప్రజలు ఈరోజు నివాళులర్పిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ , విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర ఎస్. జయశంకర్, సమాచార, ప్రసార శాఖల మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ సాహసోపేతంగా తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 2001లో ఇదే రోజున ఉగ్రవాద దాడి నుంచి పార్లమెంటును కాపాడే ప్రక్రియలో వారు తమ ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో భద్రత దళాలు కనబరిచిన అసాధారణమైన శౌర్యాన్ని ధైర్యాన్ని అమిత్ షా సోషల్ మీడియా పోస్టులో స్మరించుకున్నారు. ఈ వీరులకు వారు చేసిన త్యాగం పట్ల దేశ ప్రజలు ఎన్నటికీ కృతజ్ఞులై ఉంటారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... పార్లమెంట్ పై దాడి జరిపే పిరికి ఉగ్రవాద చర్య

సమయంలో భద్రత సిబ్బంది తమ ప్రాణాలను లెక్కచేయకుండా అడ్డుపడ్డారని విధి నిర్వహణలో వారు అత్యున్నత త్యాగం చేసిన విధానం దేశ స్మృతిలో ఏనాటికి నిలిచి ఉగ్రవాదం పై పోరాటం చేయాలన్న మన దేశ కృత నిశ్చయాన్ని మరింత బలపరుస్తుందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ ఈ సందర్భంగా ఒక సందేశమిస్తూ ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్న ధ్వంసం చేయాలన్న మన దేశం కృత నిశ్చయానికి ఈ అమరవీరుల త్యాగం స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.

NSD

**CABINET**

పారిశ్రామిక అవసరాలకు ఎగుమతులకు సంబంధించి బొగ్గు అనుసంధానం కోసం బొగ్గు వేలానికి ఒక కొత్త విధానాన్ని ప్రభుత్వం ఆమోదించింది. కోల్ సేతు అనే ఈ విధానం ద్వారా వనరులను గరిష్ట స్థాయిలో అందుబాటులోకి తెచ్చి వినియోగించుకునేందుకు వీలు కలుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన నిన్న జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కోల్ లింకేజ్ ఫర్ సీన్ లెస్ ఎఫిషియన్ అండ్ ట్రాన్స్పరెంట్ యుటిలైజేషన్ కోల్ సేతు విధానాన్ని ఆమోదించింది విలేకరులకు ఈ విషయం తెలియజేస్తూ సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విధాన ద్వారా దీర్ఘకాలికంగా పారిశ్రామిక అవసరాలకు ఎగుమతులకు వేలం ప్రతిపదికన బొగ్గు అనుసంధానానికి కేటాయింపునకు వీలు కలుగుతుందని చెప్పారు. 2016లో ప్రవేశపెట్టిన అనియంత్రిత బొగ్గు రంగం వేలం విధానానికి అదనంగా కోల్ సేతు అనే ప్రత్యేక విధానాన్ని చేర్చారని చెప్పారు. 2027 జనాభా లెక్కల నిర్వహణకు 11 వేల 718 కోట్ల రూపాయలు బడ్జెట్ కూడా క్యాబినెట్ కమిటీ ఆమోదించింది. 2027 జనాభా లెక్కలను రెండు విడతలుగా నిర్వహిస్తారని అశ్విని వైష్ణవ్ తెలిపారు. తొలిసారిగా దేశంలో డిజిటల్ సెన్సెస్ జరుగుతున్నాయని 2027 సెన్సెస్ లో కుల గణన కూడా చేరుస్తారని వెల్లడించారు.

**[S/B- ASHWINI ON COALSETU]**

కేంద్ర క్యాబినెట్ కోల్ సేతు విధానాన్ని ఆమోదించడం మన దేశ ఇంధన భద్రతను పటిష్టపరిచే దిశలో ఒక ముఖ్యమైన ముందడుగని, దీనివల్ల పెరుగుదల మరింత వేగవంతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కోల్డ్ సేతు విధానం వల్ల బొగ్గు మనర్లను సమర్ధవంతంగా పారదర్శకంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా వినియోగించుకునేందుకు ఒక కొత్త అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు. దీని వల్ల వ్యాపారంలో వెసులుబాటు పెరిగితే దేశీయంగా బొగ్గు మరింతగా అందుబాటులోకి వచ్చి దిగుమతులపై ఆధారం తగ్గుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

NSD

**PM JORDAN (WITH V/C)**:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎల్లుండి నుంచి జోర్డాన్ లో పర్యటిస్తారు jordan రాజు Abdullah II bin Al Hussein ఆహ్వానం మేరకు రెండు రోజులపాటు మోడీ ఈ పర్యటన జరుపుతున్నారు. జోర్డాన్ లో తొలిసారిగా ద్వైపక్షికంగా జరుపుతున్న ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి జోర్డాన్ రాజుతోనూ ఉన్నతాధికారులతోనూ చర్చలు జరుపుతారు భారత జోర్డాన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా జరుగుతున్న ఈ పర్యటన రెండు దేశాల మధ్య ఉన్నత స్థాయి రాజకీయ సంబంధాలను ప్రతిఫలిస్తుంది. దీనివల్ల రాజకీయ ఆర్థిక వ్యూహాత్మక రంగాల్లో ద్వైపక్షక సహకారం మరింత విస్తృతం అవుతుందని పశ్చిమసియాలో ప్రాంతీయ స్థిరత్వంపై ప్రత్యేకంగా ఈ పర్యటన దృష్టి సారిస్తారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. తీవ్రవాదానికి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్, జోర్డాన్ దేశాలు ముందు నుంచి పనిచేస్తున్నాయని రెండు దేశాలు ఉగ్రవాద బాధిత దేశాలే కాక సమిష్టి చర్య తీసుకోవడం పైన హింసాత్మకమైన తీవ్రవాదం పై పట్ల జీరో టోలరెన్స్ అనుసరించడం పైన ఉమ్మడి విధానం కలిగి ఉన్నాయని ఆకాశవాణి విలేకరి తెలియచేశారు. హింసకాండకు మతపరమైన కారణాలు సెపాలు చూపడానికి వ్యతిరేకించే జోర్డాన్ రాజు విధానం భారతదేశం అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగా

ఉందని ఆకాశవాణి విలేఖరి తెలియచేశారు. ప్రధానమంత్రి పర్యటన గురించి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో దక్షిణ వ్యవహారాల కార్యదర్శి డాక్టర్ నీనా మల్హోత్రా వివరిస్తున్నారు.

బైట్ ... నీనా

NSD

**EC-SIR:**
8 ప్రధాన రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఎన్నికల కమిషన్ ప్రత్యేక పరిశీలకులను నియమించింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఈ పరిశీలకులను నియమించారు. ఈ పరిశీలకులు ఇప్పటికే తమ పని ప్రారంభించారని ప్రతి వారంలో రెండు రోజుల పాటు ఈ రాష్ట్రాల్లో గడిపి 2026 ఫిబ్రవరిలో తుది ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ జరిగేంత వరకు ఈ పని చేస్తారని ఎన్నికల కమిషన్ వివరించింది. ఓటర్ల జాబితా సవరణ కసరత్తు సజావుగా, పారదర్శకంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడడం వారి బాధ్యతని కూడా ఎన్నికల కమిషన్ తెలియజేసింది.

NSD

**WB-VOTER LIST:**
ఇదిలా ఉండగా పశ్చిమ బెంగాల్లో 58 లక్షలకు పైగా ఎన్నుమరేషన్ ఫామ్ లను చెల్లనివిగా ప్రకటించారు. రాష్ట్రంలో 58 లక్షల 17,850 దరఖాస్తులను uncollected uncollectable గా గుర్తించినట్లు ఎన్నికల కమిషన్ తెలియజేసింది. ఈ ఓటర్ల పేర్లను ముసాయిదా జాబితా నుంచి తొలగిస్తారు. పశ్చిమబెంగాల్లో ఇంత వరకు 92.14% ఓటర్ల దరఖాస్తులను డిజిటేకరించారు.

NSD

**UNEA-7**
కార్చిచ్చులపై భౌగోళిక పోరాటాన్ని పటిష్టం చేసేందుకు చర్యలను ప్రతిపాదిస్తూ భారత్ చేసిన తీర్మానాన్ని కెన్యాలోని నైరోబిలో జరిగిన యునైటెడ్ నేషన్స్ పర్యావరణ అసెంబ్లీలో ఆమోదించారు. భారత్ ప్రతిపాదించిన ఈ తీర్మానానికి సభ్య దేశాల నుంచి సమర్ధన లభించింది

ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న కార్చిచ్చుల వల్ల అడవులకు ఏర్పడుతున్న ప్రమాదం గురించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మన దేశం చేసిన ప్రతిపాదనను భౌగోళికంగా గుర్తించారని పర్యావరణం అడవులు, వాతావరణంలో మార్పుల మంత్రిత్వ శాఖ పేర్కొంది ప్రపంచ వ్యాప్తంగా కార్చిచ్చులు అతి తీవ్రమైన పర్యావరణ సమస్యల్లో ఒకటిగా ఆవిర్భవించాయని మన దేశం పేర్కొంది.

NSD

## MESSI-KOLKATA

GOAT ఇండియా టూర్ ప్రారంభించేందుకు అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం మెస్సి ఈ ఉదయం కోల్కత్తా చేరుకున్నారు. అర్జెంటీనా సూపర్ స్టార్ కు స్వాగతం పలికేందుకు ఈ తెల్లవారుజామున ఎముకలు కొరికే చలిలో వేలాదిమంది అభిమానులు బారులు తీరారు. 14 సంవత్సరాల తర్వాత భారత్కు తిరిగి వస్తున్న లియోనల్ మెస్సి తన మూడు రోజుల పర్యటన భాగంగా హైదరాబాద్, ముంబై, న్యూఢిల్లీలో మ్యాచ్ లు ఆడతారు.

NSD

**FUR REV. PARLIAMENT ATTCK – TRIBUTE**:

Union Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, **External Affairs Minister Dr S Jaishankar** and Minister of State for Information and Broadcasting, Dr L Murugan paid homage to the brave security personnel who laid down their lives while protecting Parliament during the terrorist attack on this day in 2001. In a social media post, Mr Shah remembered the indomitable valour and courage of the security forces at that time. He added that the nation will forever remain indebted to the sacrifice and martyrdom of the heroic warriors. Defence Minister Rajnath Singh highlighted how the brave security personnel stood as an unbreakable shield during the cowardly terror attack on Parliament House. He said that their courage, supreme sacrifice and unwavering sense of duty will forever live in the nation’s conscience and inspire the country's resolve. **External Affairs Minister Dr S Jaishankar said that their bravery reinforces the nation's determination to eliminate terrorism in all its forms and manifestations.** Minister of State for Information and Broadcasting Dr L. Murugan also said that the supreme sacrifice of soldiers in the line of duty has protected the sanctity of the country's democracy and upheld the nation's sovereignty.

The government has approved the 'CoalSETU' policy, creating a new window for

the auction of coal linkages for diverse industrial uses and exports. It will ensure fair access and optimal utilisation of the resource. The Cabinet Committee on Economic Affairs chaired by Prime Minister Narendra Modi yesterday gave nod to the Policy for Auction of Coal Linkage for Seamless, Efficient & Transparent Utilisation (CoalSETU). Briefing media, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the policy will allow allocation of coal linkages on an auction basis for long-term for any industrial use and export by adding a separate window named 'CoalSETU' in the NRS (Non-Regulated Sector) Linkage Auction Policy of 2016.

**[S/B- ASHWINI ON COALSETU - 18 SECS]**

The Cabinet has also cleared Budget of 11,718 crore rupees for conducting Census 2027. Mr Vaishnaw said, Census 2027 will be conducted in two phases. He said, it will be the first ever digital Census. Caste Enumeration will be included in Census 2027.

**<><><>**

Prime Minister Narendra Modi has said, the approval of the CoalSETU policy by the Union Cabinet is an important step towards strengthening India's energy security and accelerating growth. In a social media post yesterday, Mr Modi said, the CoalSETU policy will create a new window to enable seamless, efficient and transparent utilisation of coal. He said, it will support Ease of Doing Business, boost domestic availability and reduce dependence on imported coal.

**<><><>**

The Election Commission has appointed Special Roll Observers (SROs) to oversee the Special Intensive Revision (SIR) of the Electoral Rolls in eight major states. The observers have been assigned to West Bengal, Tamil Nadu, Uttar Pradesh, Gujarat, Kerala, Madhya Pradesh, Chhattisgarh and Rajasthan. The poll body said, the observers have already commenced their work and are expected to be present in these states for two days each week until the publication of the final electoral rolls in February 2026. Their mandate is to ensure that the revision exercise is carried out smoothly and transparently.

**<><><>**

India's resolution on "Strengthening the Global Management of Wildfires" was adopted at the 7th Session of the United Nations Environment Assembly (UNEA-7) in Nairobi, Kenya yesterday. The resolution, moved by India, received wide support from Member States, reaffirming global recognition of the urgent need to address the rising threat of wildfires worldwide. In a statement, the Ministry of Environment, Forest and Climate Change said, India underlined that wildfires have emerged as one of the most pressing environmental challenges globally.

**<><><>**

Kolkata is buzzing with excitement as football icon Lionel Messi arrived in the city in the wee hours today to begin his much-anticipated GOAT India Tour. Thousands of fans braved the December chill to catch a glimpse of the football legend as he arrived at the airport.

**[S/B-MESSI-FOOTBALLER - 11 SECS]**

The Argentine superstar's visit marks his return to India after 14 years and kicks

off a three-day tour that will also take him to Hyderabad, Mumbai, and New Delhi. The tour includes public appearances, cultural events, and football exhibitions.